క్లుప్తంగా

నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రాక

చౌటుప్పల్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు సోమవారం చౌటుప్పల్‌కు రానున్నట్లు పార్టీ మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ భిక్షంగౌడ్ తెలిపారు. ఆదివారం నాయకులతో కలిసి స్వాగత ఏర్పాట్లు పరిశీలించారు. హైదరాబాద్ నుంచి నల్లగొండకు వెళ్తూ చౌటుప్పల్‌లో ఆగనున్నారని.. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలకాలని కోరారు. ఆయన వెంట మండల, మున్సిపల్ కమిటీల అధ్యక్షులు కైరంకొండ అశోక్, కడారి కల్పన, నాయకులు శాగ చంద్రశేఖర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కళాకారులకు డప్పులు పంపిణీ



డప్పులు పంపిణీ చేస్తున్న సంజీవరెడ్డి

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన డప్పు కళాకారులకు వైఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఝెల్లంల సంజీవరెడ్డి ఆదివారం డప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాసగళ్ల స్వామి, చందు, శీల బాలకృష్ణ, శిగ స్వామి, రాంరెడ్డి, విఠల్‌రెడ్డి, బీస నరహరి, చిరంజీవి తదితరులు ఉన్నారు.

నోట్‌బుక్స్ అందజేత

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి అనుబంధంగా కొనసాగుతున్న సాంస్కృత వేద పాఠశాల విద్యార్థులకు వినయ్‌కుమారాచార్యులు, కారంచేడు సుమన శ్రీహరిలు ఆలయ ఉప ప్రధానార్చకులు కొడకండ్ల మాధావాచార్యులు ఆదివారం నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జానకి, ఉపాధ్యాయులు ఉన్నారు.

మొక్కలు నాటాలి

భువనగిరి: ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రఘు అఖిల అన్నారు. పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఆదివారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం చెట్ల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాలు కురువాలని పూజలు

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరంలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వర్షాలు కురువాలని కోరుతూ ఆదివారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. డప్పుచప్పుళ్లతో కప్పకాముడు ఆడి జలబిందెలతో అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శివగళ్ల ముత్యాలు, ఉపాధ్యక్షులు పుట్టల ముత్యాలు నల్ల ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి బంగారుగళ్ల ధనుష్, మేడి శంకరయ్య, నల్ల రమేష్, రుద్రాల విక్కి, సాయిలు, యాదయ్య, నల్ల శ్రీరాములు, మల్లేశం, కొంగరి రాజలింగం, మంటి శివకుమార్, నల్ల అరుణ్ పాల్గొన్నారు.

గుండాల : వర్షాలు కురవాలని కోరుతూ మండలంలోని అంబాల గ్రామంలో ఆదివారం బొడ్రాయి, ముత్యాలమ్మ, ఆంజనేయ స్వామికి జలాభిషేకం నిర్వహించారు. సాయిబాబా, ఆంజనేయ స్వామి ఆలయాల్లో వరద పాశం కార్యక్రమాన్ని చేపట్టి ఆంజనేయ స్వామికి సింధూరం సమర్పించి పూజలు నిర్వహించారు. మహిళలు చుట్టుకాముడు ఆడి వర్షాలు కురవాలని వరుణుడికి పూజలు చేశారు.

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గ్రామంలో వర్షాలు కురవాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. కప్పలకు జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నెకంటి మారెమ్మ, కర్నెకంటి నాగమ్మ, ఏలేం లక్ష్మి, కొత్త గౌతమి, సావిత్రమ్మ, యాదమ్మ, సత్తమ్మ, కళమ్మ, విజయ పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా భాస్కర్

మోత్కూరు : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షుడిగా మండలంలోని సదర్శాపురం గ్రామానికి చెందిన కారోబార్ సూరారం భాస్కర్‌ను నియమిస్తూ ఆదివారం ఆ సంఘం రాష్ట్ర జేఏసీ చైర్మన్ నర్సింహులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

మత్స్య సొసైటీ డైరెక్టర్ మృతి

గుండాల : గుండాల మత్స్య కార్మిక సహకార సంఘం డైరెక్టర్ నల్ల యాదయ్య ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిందం వరలక్ష్మి ప్రకాష్, కుంచాల సుశీలఅంజిరెడ్డి, మహ్మద్ ఖలీల్, ఎం.డి.షర్ఫొద్దీన్, సూదగాని రామచంద్రయ్య, పాడిశెట్టి వెంకన్న, కొడవర్తి భాస్కర్, ఎం.డి.సిరాజోద్దీన్, యాదగిరి ఉన్నారు.

మహా సభ అసెంబ్లీ అధ్యక్షుడిగా మశ్చేందర్

భూదాన్‌పోచంపల్లి : అఖిల భారత యాదవ మహాసభ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షుడిగా మండలంలోని దేశ్‌ముఖి గ్రామానికి చెందిన దుర్గం మశ్చేందర్‌యాదవ్ ను నియమిస్తూ ఆదివారం జిల్లా అధ్యక్షుడు సుక్కల సత్యం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన ఆయోధ్య యాదవ్ యామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, ఉపాధ్యక్షుడు మేకల శ్రీనివాస్, బక్కతట్ల జంగయ్య, గుండు జంగయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

సీఎం గారూ.. మా సమస్యలు తీర్చండి

- కలగానే ఆర్టీసీ బస్సు డిపో, 30 పడకల ఆస్పత్రి, డిగ్రీ కాలేజీ ఏర్పాటు
- కార్యరూపం దాల్చని హామీలు
- నేడు తిరుమలగిరికి సీఎం రాక..
- సమస్యలకు మోక్షం లభిస్తుందన్న ఆశతో మోత్కూరు ప్రజలు



మోత్కూరు : మోత్కూరు పట్టణంలో ఆర్టీసీ బస్ డిపో, 30 పడకల ఆస్పత్రి, రెవెన్యూ డివిజన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలిపోయాయి. ఎన్నికల సమయంలో హామీలిస్తున్న నేతలు ఆ తరువాత పట్టించుకోవడం లేదు. సోమవారం తిరుమలగిరికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్న నేపథ్యంలో పట్టణవాసులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

వ్యాపార, వాణిజ్య కేంద్రంగా మోత్కూరు

మోత్కూరుకు ఎంతో ప్రాధాన్యం ఉంది. తాలూకా పంచాయతీ సమితి మండల కేంద్రం నుంచి మున్సిపాలిటీ ఏర్పడింది. ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాలకు వ్యాపార, వాణిజ్య, విద్య, వైద్య పరంగా ప్రధాన కేంద్రంగా మారింది. భువనగిరి జిల్లాలో యాదగిరిగుట్టలోనే ఆర్టీసీ డిపో ఉంది. దీంతో మోత్కూరులో మరో డిపో ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఎంతోకాలంగా కోరుతున్నారు. అలాగే ఆస్పత్రి స్థాయి పెంచకపోవడం, పోస్టుమార్టం సౌకర్యం లేకపోవడంతో ప్రజలు రామన్నపేటకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఆస్పత్రిని 30 పడకలకు పెంచాలన్న డిమాండ్ ఉంది. మోత్కూరును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా చేయాలని సుదీర్ఘకాలం ఆందోళన కార్యక్రమాలు కొనసాగాయి. అలాగే డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఈ ప్రాంత విద్యార్థులు భువనగిరి, రామన్నపేట తదితర ప్రాంతాలకు పోతున్నారు. ఈ క్రమంలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. కొందరు మధ్యలోనే చదువు మానేస్తున్నారు. ఆయా సమస్యలపై రాజకీయ పార్టీలు, ప్రజా, విద్యార్థి, యువజన సంఘాలు తరచూ ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఇక్కడ పర్యటనలకు విచ్చేసే మంత్రులు, ఎంపీ, ప్రభుత్వ ఉన్నతాధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా ప్రయోజనం లేకుండాపోయింది. నేడు తిరుమలగిరిలో జరిగే సీఎం బహిరంగసభలో సమస్యలకు మోక్షం లభిస్తుందన్న ఆశతో ఈ ప్రాంతవాసులు ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భూదాన్‌పోచంపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



వలిగొండ : వెల్వర్తిలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 2008–10 ఇంటర్మీడియట్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గోవర్ధన్, వెంకటేశ్, పూర్వ విద్యార్థులు మక్తాల నర్సింహ, బాలకృష్ణ, తండ శ్రీశైలం, చేరాల లింగస్వామి, సీత శ్రవన్, కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి లింగస్వామి, ఎండీ సాబేర్, బల్లాడి భిక్షపతి, రాము, మహేశ్, మస్నం ప్రసాద్, గుండు ప్రవీణ్, సంజు, భాను, సూర్యకుమారి, శ్రీలక్ష్మి, ఝాన్సీ, మాధవి, శ్రీలత, భార్గవి, అరుణ, కల్యాణి, కవిత నాగమణి, స్వాతి, త్రివేణి ప లువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వెల్వర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 – 2000బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ గురువులు భాషెట్టి కృష్ణమూర్తి, సింహయ్య, ఎల్లయ్య, చెన్నకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, చేగూరి మల్లేశం, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి : ఎమ్మెల్సీ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

చౌటుప్పల్ : యువత రాజకీయాల్లోకి రావాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో సీపీఐ మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో రోజుకో పార్టీ మారుతూ పూటకో కండువా మారుస్తున్న నేతలే ఉన్నారన్నారు. పేదల పక్షాన నిరంతరం పోరాడుతున్నది కేవలం వామపక్ష పార్టీలేనన్నారు. పరిశ్రమల కాలుష్యంతో ఈ ప్రాంతం ప్రమాదంలో కూరుకుపోయిందన్నారు. కాలుష్యాన్ని నియంత్రించకపోతే ఆయా పరిశ్రమలను ముట్టడిస్తామని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చౌటుప్పల్‌కు బస్ డిపో మంజూరు చేయాలన్నారు. (అంతకుముందు పార్టీ జెండాను ఎగురవేశారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అమరుల సేవలను స్మరించుకున్నారు. సీపీఐ నాయకులు పిల్లి శంకర్, కడవేరి కౌసల్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు ఎండి.ఇమ్రాన్, దయాకర్‌రెడ్డి, సంజీవ, రామలింగం, రెహమాన్, రాములు, సుధాకర్, వెంకటేష్, యాదయ్య, పాపయ్య, బుచ్చయ్య, యాదయ్య, నర్సింహ్మ, కృష్ణ, భాస్కర్, మనోహర్, అజయ్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మోటకొండూర్: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జినుకల శ్యాంసుందర్ పేర్కొన్నారు. ఆదివారం మోటకొండూరులోని బాలుర హాస్టల్‌ను తనిఖీ చేశారు. దుస్తువులు, దుప్పట్లు అందాయా.. అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం ఎలా ఉంటుంది ఆరా తీశారు.

బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

గుండాల : మండలంలోని కొమ్మాయిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు ఎమ్మెల్యేను కలిసిన వారిలో దాసగాని బాలరాజు, నారగాని సంతోష, ఉపేంద్ర, బూడిద పారిజాత, పెంటమ్మ, సుగుణ, అనిత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో వన భోజనాలు



వన భోజనంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ మోత్కూరు పట్టణ శాఖ ఉపాధ్యక్షురాలు మరాఠి విజయలక్ష్మీఅంజయ్య ఆధ్వర్యంలో కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, రైల్వే బోర్డు మాజీ మెంబర్ కె.నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, చాడ మంజుల, నాయకులు సజ్జనం మనోహర్, చేకూరి మల్లేషం, కందుకూరి ప్రకాష్, దశరథ, అన్నెపు సత్యనారాయణ, తీగల శ్రీధర్ గౌడ్, బీసు మధు, బద్దం మహేందర్‌రెడ్డి, శశిరేఖ, పద్మ, శ్రావణి, హరిత, ఐలమ్మ, సైదమ్మ, మల్లేష్ పాల్గొన్నారు.

శ్రీపాల్‌రెడ్డికి సన్మానం

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామివారిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనను అర్చకులు పూలమాల, శాలువాతో సత్కరించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగుల గర్జనను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ధరణికోట నర్సింహ

భూదాన్‌పోచంపల్లి : దివ్యాంగుల గర్జనను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధరణికోట నర్సింహ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్), ఆసరా ఫించన్‌దారుల పోరాట సమితి సంఘాల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం వికలాంగుల హక్కుల పోరాటసమితి మండల కన్వీనర్‌గా ఏర్పుల శివయ్య, ఆసరా పింఛన్‌దారుల పోరాటసమితి కన్వీనర్‌గా మన్నె లక్ష్మారెడ్డిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, బస్వయ్య, మధు, కుక్క కుమార్, వెంకటేశ్, మల్లేశం, ఉపేందర్, కరుణాకర్, కుమార్, రాములు, ఆర్మల్‌రెడ్డి, శ్రీకాంత్, నవీన్, యాదయ్య, జంగయ్య పాల్గొన్నారు.

సన్నాహక సదస్సును జయప్రదం చేయాలి

ఆత్మకూరు(ఎం): ఈ నెల 22న జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన పెన్షన్‌దారుల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి అన్నారు. ఆదివారం మండలంలోని పల్లెర్లలో దివ్యాంగులు, పెన్షన్‌దారుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో లోడి ధనుంజయ్య, గోపాల్, సంగి యాదమ్మ, ఏనుగు సత్తిరెడ్డి, జనార్దన్, సిద్ధిరాములు సోమయ్య పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

మోత్కూరు : ఈ నెల 23, 24తేదీల్లో మండల కేంద్రంలోని పీఆర్‌జీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి ఆవిష్కరించారు. మోత్కూరు పట్టణంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాచకొండ రాములమ్మ, అంజయ్య, గుండు లక్ష్మి, ఐనర్సింహ, తీగల సావిత్రి, లోడె యాదమ్మ, అబ్బాస్, అంజమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి



మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

భువనగిరిటౌన్ : హైదరాబాద్‌లోని నవ చేతన విజ్ఞాన కేంద్రంలో ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేసిన దుండగులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. పాలస్తీనా పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న మారణకాండను ఆపాలని డిమాండ్ చేస్తూ నిరస తెలుపుతున్న వారిపై బీజేపీ దాని అనుబంధ సంఘాలు దాడిని చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ లో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మోకాళ్లపై నిల్చుని నిరసన తేలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తుపుల అభిలాష్, జానీ, నవీన్, బన్నీ పాల్గొన్నారు.

మాతృదేవోభవ - పితృదేవోభవ సభ్యులకు సేవా రత్న అవార్డులు

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృదేవోభవ-పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు హైదరాబాద్‌లోని షేరింగ్ సర్వింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసే సేవా రత్న అవార్డులు లభించాయి. సంస్థ సభ్యులు బాలెంల నరేష్, బాలెంల అరవింద్, సంస్థ అధ్యక్షుడు కురుమేటి నవీన్‌లు ఆదివారం యూట్యూబర్ రంజిత్, ప్రపంచ రక్తదాత డాక్టర్ సంపత్‌కుమార్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



యాదగిరిగుట్ట: కూచిపూడి నృత్య ప్రదర్శన ఇస్తున్న చిన్నారులు



భువనగిరి: మినీ శిల్పారామంలో నాట్యం చేస్తున్న చిన్నారులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాడ వీధిలో ఆదివారం సాయంత్రం వరంగల్‌లోని శ్రీ నాట్యవేద కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల కూ చిపూడి నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.

మినీ శిల్పారామంలో..

భువనగిరి: భువనగిరి మండలం రాయగిరి పెద్ద చెరువు వద్ద మినీ శిల్పారామంలో ఆదివారం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మాస్టర్ రమేష్‌రాజ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చిన భక్తులు మినీ శిల్పారామాన్ని కూడా సందర్శించి నృత్య ప్రదర్శనను తిలకించారు.

నిరుపేదలందరికీ ఇళ్లు నిర్మిస్తాం : ప్రభుత్వ విప్



ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య భరోసా ఇచ్చారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా ఆదివారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో పర్యటించారు. వివిధ వార్డుల్లో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇసుక, లేబర్ సమస్యలతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం యాదాద్రి వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. . ఫ్రూట్ సలాడ్, ఫూడ్ కోర్టు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, నాయకులు మండల అధ్యక్షులు మంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు బందారపు బిక్షపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, ముక్కెర్ల మల్లేష్, గౌళికార్ రాజేష్, ఎరుకల హేమేందర్, పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, బిట్టు హరీష్, రాంచందర్, రమేష్, మధు, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడే వారికే పదవులు

ఆలేరురూరల్ : పార్టీ కోసం కష్టపడే వారికే పదవులు దక్కుతాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్‌గౌడ్ నియమితులైన సందర్భంగా ఆదివారం మండలం మంతపురి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఽ అనంతరం పల్లె శ్రీనివాస్‌గౌడ్‌ను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పార్టీ శ్రేణులు గజమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆడెం సంజీవరెడ్డి, ఎల్లముల సంజీవ్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య, జాలపు వనజారాణి, వెంకటస్వామి, జి.అశోక్, కొంద్రాజు వెంకటేశ్వర్రాజు, పేరపు రాములు, చందు, కె.సాగర్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఎజాజ్, తుంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో సత్తాచాటాలి



మాట్లాడుతున్న ఉట్కూరి అశోక్‌గౌడ్

భూదాన్‌పోచంపల్లి : స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తాచాటాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణకేంద్రంలో బీజేపీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల కమిటీ ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా మేకల రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సుర్వి శ్రీనివాస్‌గౌడ్, బోదాసు మల్లేశ్, పొట్ట శివ, మేకల గీత, ప్రధాన కార్యదర్శులుగా ముద్దం హరీష్, గంగదేవి విజయ్, కార్యదర్శులుగా బైరు కృష్ణ, పొట్ట మల్లేశ్, మర్రిపాల మహేశ్, సందెన బాల్‌నర్సింహ, మన్నె ప్రకాశ్‌రెడ్డిలు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లాకమిటీ సభ్యుడు పల్లెకాడి బస్వయ్య, గంజి బస్వలింగం, మేకల చొక్కారెడ్డి, జి. ప్రభాకర్, శ్రీకాంత్, వెంకటేశ్, మల్లారెడ్డి, లచ్చిరెడ్డి, జంగారెడ్డి, లింగస్వామి, శంకర్, సీత లక్ష్మయ్య, చంద్రవాస్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల మహోత్సవం



భువనగిరి : కుమ్మరివాడలో బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వస్తున్న మహిళలు



భువనగిరి : పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి



చౌటుప్పల్ రూరల్: పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

భువనగిరి : పట్టణంలోని కుమ్మరివాడలో ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్ల శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపు స్థానిక పోచమ్మ దేవాలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునందన్, రాజశేఖర్, నాయకులు కిష్టయ్య, చంద్రయ్య, బాల సత్తయ్య, సత్యనారాయణ, అంజయ్య మాజీ మున్సిపల్ బర్రె జహంగీర్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో మహంకాళి అమ్మవారి జాతర ఉత్సవాల్లో భాగంగా బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలతో, డప్పు చప్పుళ్లతో అమ్మవారికి బోనాలను సమర్పించారు. గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడి పంటలు పండాలని అమ్మవారిని వేడుకున్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మాధవనగర్‌లో ఆదివారం శ్రీ పెద్దమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పువాయిద్యాలతో ప్రదర్శనగా వచ్చి అమ్మవారికి బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, మాజీ కౌన్సిలర్ బోగ భానుమతివిష్ణు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు భోగ గణేశ్, ఉపాధ్యక్షుడు కోడి చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శి నాగులు, సహాయకార్యదర్శి మూశం గోవర్ధన్, కోశాధికారి అందెకోటి వెంకటేశ్, దేవాలయకమిటీ అధ్యక్షుడు యంబ యాదగిరి, భోగ కుమార్, ప్రధానకార్యదర్శి బిట్ల గణేశ్, అందెకోటి ధన్‌రాజ్, బాలరత్నం, మహేశ్, వెంకటేశ్, గణేశ్, కోటేశ్వర్, బోడ నారాయణ, గుండు గణేశ్, బింగి సత్తయ్య, నాగేశ్వర్, యాదగిరి పాల్గొన్నారు.

ఆంథోల్ మైసమ్మ ఆలయంలో ..

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని ఆంథోల్ మైసమ్మ ఆలయంలో ఆదివారం బోనాల పండుగ వేడుకను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. వేడుకలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు



గుండాల : వస్తాకొండూర్‌లో బోనాలు ఎత్తుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న మహిళలు



చౌటుప్పల్‌రూరల్ : ఆంథోల్ మైసమ్మ ఆలయంలో..

టీపీసీసీ అధ్యక్షుడికి సన్మానం



టీపీసీసీ అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వెళ్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఆదివారం టీపీసీసీ ప్రతినిధులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, రాచమల్ల రమేష్‌లు కలిసి ఆయనను సన్మానించారు. స్థానిక ఎన్నికల్లో అవలంభించే కార్యక్రమాలను వివరించారు.

నిబంధనలు సవరించాలి

మోత్కూరు : నేతన్న భరోసా పథకంపై విధించిన నిబంధనలను సవరించాలని తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి పోచం కన్నయ్య, మండల సంఘం అధ్యక్షులు వంగరి రాములు, నాయకులు కొక్కుల సత్యనారాయణ, సంఘం మేనేజర్ వేముల నర్సయ్య, పెండెం రాజారామ్, పోచం రాజు, రేగోటి యాదగిరి, వంగరి బాలరాజు, చిందం చంద్రమౌళి, వేముల దశరథ, పోచం సురేష్ తదితరులు ఉన్నారు.